Regd. No.
H. ND. 18
సంపుటి: 56
సంచిక: 44

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

1-11-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

సంపాదకులు : నెల్లూరు శ్రీరామమూర్తి

మండలాలు పార్టీ అధికార కేంద్రాలు కాబోతాయా? శిక్షణాల లక్ష్యం అదా?

ఒకవ్యక్తి గ్లామర్‌మీద ఆధారపడిన పార్టీలు ఆ వ్యక్తితోనే అంతమౌతాయి. తమిళనాడులో అన్నా డి.ఎం.కె. ఎంతో, ఆంధ్రలో తెలుగుదేశం భవిష్యత్తూ అంతే. అయినందువల్ల ఆయనకంటే పార్టీని పెంపొందించి, దాన్ని దేశవ్యాప్తమైన పార్టీగా విస్తరింపచేయాలని సంకల్పించడం; రాష్ట్రంలో పరిపాలనకు పార్టీకి తేడా లేకుండాచేసి శాశ్వతంగా వ్యవస్థీకరించుకోవాలని తలంచడం వెర్రిమొర్రి ఆలోచనలు. ప్రయత్నాలు కూడా అవుతున్నాయి. విచిత్రం! సినిమా మోజులో కొట్టుకుపోయే పామరజనాన్ని, వారి అజ్ఞానాన్ని, అమాయకత్వాన్ని అర్థం చేసుకోగలం; కాని విద్యాధికులు, రాజకీయ అనుభవజ్ఞులైన పెద్దలుకూడా కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదుతున్నారంటే తెలియక అలాచేస్తున్నారనుకోలేము; వారి ఆ వైఖరికి అనేక కారణాలుంటాయి. అందులో ఒకటి అధికారపిపాస, అవకాశవాదం; ముఖ్యంగా వ్యక్తిగతస్వార్థంకోసం అటువంటివారు రాష్ట్రానికి, దేశానికి ద్రోహం చేస్తున్నారనడం అసత్యం కాబోదు.

నెహ్రూ ప్రధానిగా వున్నపుడు కేరళలో శ్రీ నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిత్వంలో దేశంలోనే మొట్టమొదటగా ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వం గ్రామస్థాయి నుండి పరిపాలనయంత్రాంగం స్థాయివరకు, అన్ని శాఖలను, పార్టీవారితో నింపివేయడానికి ఉపక్రమించింది; వారి ఆ కార్యక్రమం కొంత పురోగమించింది కూడా. దానిపై రాష్ట్రంలోనేకాదు; దేశమంతటాకూడా ఆందోళన ప్రారంభమైంది; దానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవర్గాలు గగ్గోలు పెట్టాయికూడా. పాపం, జవహర్లాల్ నెహ్రూ అంతటి నిజమైన ప్రజాస్వామ్యవాది ఏమి చేయడమూ తోచక సందిగ్ధంలో పడిపోయారు. ఆచార్య కృపలానీ వంటి పెద్దలుకూడా నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయించమని బహిరంగంగానే ఆందోళన చేశారు. అనాడు శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ అధ్యక్షురాలు; కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దుచేయించేవరకు ఆమె నిద్రపోలేదు. ఆ తర్వాత కమ్యూనిస్టు ప్రభుత్వాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వాలూ ఏర్పడ్డాయి. సంకీర్ణ ప్రభుత్వాలూ వచ్చాయి; కాని అనాడు నంబూద్రిపాద్ ప్రభుత్వం కొనసాగి వుంటే "రెడ్‌స్టార్ ఓవర్ కేరళ"

పరిశీలకుడు

—కొనవ 6 వ పేజీలో



జాతి సమైక్యతకోసం చిరునవ్వుతో ప్రాణాలర్పించిన ప్రధాని ఇందిరాగాంధీ

(అక్టోబరు 31 తేది ఆమె ప్రథమ వర్ధంతి: సంపాదకీయం 3 వ పేజీ)

పత్రికా విలేఖరులపై పోలీస్‌నుఉసిగొల్పుతున్నారు!

మా హైదరాబాదు ప్రతినిధి

ఎన్‌కౌంటర్ పత్రిక ఎడిటర్ శ్రీ పింగళి దశరథరాం హత్య, తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్ఠను దిగజారుస్తున్నది. ఎల్లోజర్నలిజం పాటిస్తో, పత్రికాస్వాతంత్ర్యాన్ని హరించివేయడానికి ఎన్.టి.ఆర్. చంద్రబాబునాయుడు కలిసి ప్రెస్ బిల్లు తేవాలని చేసిన ప్రయత్నంపైనా, ప్రతిపాదన విరమించుకుంటున్నామని ఎన్.టి.ఆర్. వ్యంగ్యంగా ప్రకటించిన మూడురోజులకే ఈ హత్య జరిగింది. దీనితో తెలుగుదేశానికి ప్రమేయం వుందని దశరథరాం భార్య, తల్లి వెనువెంటనే ఆరోపించారు.

దీనికితోడు, హత్య సంఘటనలో విజయవాడ పోలీసు అధికారుల ప్రవర్తన ప్రజలలో పలురకాల సందేహాలు కల్గించింది. విజయవాడ అర్బన్ పోలీసు ఎస్.పి శ్రీ వ్యాస్ ఎన్.టి.ఆర్. నోట, తెలుగుదేశం నాయకులందరికీ సన్నిహితుడనే విషయం జగద్విదితం. దశరథరాం కత్తిపోట్లకు గురికాగానే, పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించడమని పోలీసుస్టేషనుకు తీసుకపోయారు. అప్పటికి అతనిలో కొనవూపిరి వుందని, సరైన వైద్యసౌకర్యం కల్గించివుంటే, బ్రతకడానికి అవకాశం వుండేదేమోనని కొందరు సందేహం వ్యక్తంచేస్తున్నారు. ఢిల్లీనుండి వెలువడే ప్రసిద్ధ 'హిందూస్థాన్ టైమ్స్' దినపత్రిక ఈ వార్త ప్రచురిస్తూ, దశరథరాంను పోలీసుస్టేషనుకు తీసుకవెళ్ళి బుద్ధిపూర్వకంగా ఆయనను చావనిచ్చారని వ్రాసింది. ఈ అభిప్రాయంతో పలువురు ఏకీభవిస్తున్నారు.

ఇంకొక ప్రక్క విజయవాడ ఎస్.పి శ్రీ వ్యాస్, ఈ సంఘటనను తేలికగా తేల్చిపారేయడానికి యత్నిస్తున్నారు. ఈ హత్యతో రాజకీయ ప్రమేయాలేవీ లేవని దశరథరాంకు వ్యక్తిగత విరోధులైన మరొక పత్రిక ఎడిటర్ కొర్రి, స్థానిక గూండా తోటరాముడు ఇందుకు బాధ్యులని శ్రీ వ్యాస్ అందమైన కథ ఒకటి అల్లి పత్రికా విలేఖరులకు నచ్చ చెప్పడానికి యత్నించారు. దీనిపైకూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.

దశరథరాం తన పత్రికలో వ్రాసిన వ్రాతలను ఎవరూ హర్షించడంలేదు; సమర్థించడంలేదు. ప్రజాజీవితంలో వున్నటువంటివారి వ్యక్తిగత, కుటుంబ జీవితాలపై అధమస్థాయి భాషలో, నీచాతినీచమైన ఆరోపణలు చేయడం ఎన్‌కౌంటర్ పత్రిక తత్వం. దానిని పత్రికా ప్రపంచంకూడా సహించదు; ప్రోత్సహించదు.

అయితే, ఈ సంఘటనను పత్రికా విలేఖరులకు పరోక్షమైన హెచ్చరికగా, బెదిరింపుగా చిత్రించడమే అందరినీ కలవరపరుస్తున్నది. హత్యకు రాజకీయ కారణాలున్నాయని ఒకటైన్నా పత్రికలు, వ్యక్తులు సూచిస్తున్నారు. దాని విషయం

—కొనవ 6 వ పేజీలో

In the Court of the Subordinate Judge of Kavali

E P No 32 of 1984 O S No 33 of 1975

Indian Overseas Bank, Incorporated Under the Banking Companies (Acquisition and transfer of undertakings) Act 1970 repretented by its Manager Cathedrel Barnch, Madras —Decreeholder/Plaintiff

Versus

1) East Coast Sea Food Corporation a partnership firm represented by the Managing Partner KMK Naidu and another partner K Kondaiah Naidu
2) K M K Naidu 3) K Kondaiah Naidu
4) K Rama Subbamma —Judgement debtors

ఈ క్రిందని షెడ్యూలులో వివరించబడిన స్థిరాస్తిని ఈ కోర్టువారి ఎదుట తే 13-11-85 ది ఉదయం 11 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. పాటదార్లు కోర్టుకు హాజరై పాట పెట్టుకొనవచ్చును.

— షెడ్యూలు —

కావలి తాలూకా [illegible] గ్రామంలో.

1) నెం. 866 కు పట్టా మా సర్వే నెం. 800/2 యందు 3.77 ఎకరములు లేక 1.526 హెక్టార్లు గల భూమిలో యందు 1-60 ఎకరములు లేక 0.607 హెక్టార్లు గల భూమికి హద్దులు: తూర్పు) [illegible] భూమి. దక్షిణం) [illegible] భూమి, పడమర) [illegible] ఉత్తరం) [illegible] భూమి

వాటి ధరకు రు. 8000-00 లు. అమితా ధరకు రు. 9000-00 లు

2) [illegible] పట్టా మా సర్వే నెం. 810 కు యందు 6.11 ఎకరములు లేక 2.087 హెక్టార్లు గల భూమిలో 1వ ప్రదేశం యందు 0.90 ఎకరములు లేక 0.364 హెక్టార్లు గల భూమికి హద్దులు: తూర్పు) [illegible] భూమి దక్షిణం) [illegible] పడమర) [illegible] భూమి, ఉత్తరం) [illegible] భూమి. ఈ హద్దులలోని భూమి యందు 0.90 ఎకరములు లేక 0.364 హెక్టార్లు గల భూమి

2వ ప్రదేశం యందు 1.20 ఎకరములు లేక 0.486 హెక్టార్లు గల భూమికి హద్దులు: [illegible] యందు 1.20 ఎకరములు [illegible] యందు 2.10 ఎకరములు

వాటి క్రయం రు 4200-00 లు 1 వ ప్రతి అమితా ధరకు రు 5400-00
2 వ ప్రతి అమితా ధరకు రు 7200-00

3) [illegible] సర్వే నెం 909-1 యందు 0.49 ఎకరములు లేక 0.198 హెక్టార్లు గల భూమిలో [illegible] యందు 0.22 ఎకరములు లేక 0.089 హెక్టార్లు గల భూమి [illegible] 4/9 [illegible]

వాటి క్రయం రు 300-00లు, అమితా క్రయం రు 6000-00 లు

4) నెం 61 కు పట్టా [illegible] సర్వే నెం 783-1 యందు 12.00 లేక 4.856 హెక్టార్లు గల భూమి

వాటి క్రయం రు 6000-00 లు. అమితా క్రయం రు 7200-00 లు

5) నెం 18 కు పట్టా [illegible] సర్వే నెం 161-1 యందు 1.29 ఎకరములు లేక 0.522 హెక్టార్లు గల భూమి

వాటి క్రయం రు 300-00 లు అమితా క్రయం రు 854-00 లు

6) [illegible] సర్వే నెం 161-3 యందు 3.75 ఎకరములు లేక 1.517 హెక్టార్లు గల భూమి. వాటి క్రయం రు 1900-00 అమితా క్రయం రు 2250-00

7) నెం 65 కు పట్టా [illegible] సర్వే నెం 406 యందు 20-66 ఎకరములు లేక 8.361 హెక్టార్లు [illegible] యందు 10.33 లేక 4.181 హెక్టార్లు గల భూమికి హద్దులు: [illegible]

వాటి క్రయం రు 5000.00లు. అమితా క్రయం రు 6198.00 లు

1) తే 22-8-1970 [illegible]

2) తే 22-8-1970 [illegible] తే 13-11-1985 ది

జి. దశరథరామయ్య బి.ఏ. బి.ఎల్.
వాది అడ్వకేటు-కావలి

నా నెల్లూరు జ్ఞాపకాలు : ప్రొఫెసర్ శేషాద్రి

నెల్లూరుకుప్రాణంమాపేట; అదే, స్టోన్‌హౌస్‌పేట!

[illegible]

> పాలెలకు-
> సినిమాల వారికి-
> కిరసనాయిలుకు-
> కోతులకు-
> కోమట్లకు
> అన్నిటికీ ప్రసిద్ధి
> మా పేట!

[illegible]

—కావలి శివ శేషగిరి

పంస్కారి

[illegible]

పినాకినీ తీరం

కొందరు సంపన్నులు— మంచి ఆలోచనలు

[illegible]

—కావలి శివ శేషగిరి

జమీన్‌రైతు

సంస్మరణ

జాతి సమైక్యతకోసం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చిరునవ్వుతో తన ప్రాణాలనే అర్పించి సంవత్సరం గడచింది. కాలం వేగాన్ని అంచనా వేయలేముకాని, ఇందిరమ్మ వదిలిన స్మృతిలోమాత్రం పదిలంగా వున్నట్లే వుంది. శక్తి తేజస్సులు విరజిమ్మే ఆమె దివ్య విగ్రహం కళ్లముందు వున్నట్లే వుంది. ఆమె ప్రజల హృదయాలలో అంతటి చెరగని శాశ్వత ముద్రను వేసిపోయింది. కాని ఈనాడు ఆమె లేరు. ఇక మిగిలింది ఆమె స్మృతులే.

ఆమె జీవితం ఎంతటి సార్థకమైనదో ఆమె మరణం అంతటి చరితార్థమైనది. అప్పుడు మహాత్మాగాంధీ మత సామరస్యంకోసం ఒక మతోన్మాది రివాల్వర్ గుండుకు నేలకొరిగారు. ఏడాదిక్రితం ఇందిరమ్మ దేశ సమైక్యతకోసం తన స్వంత రక్షకుల తూటాల వర్షానికి తూట్లుపడి కూలిపోయింది. పరివారంలో ఏర్పడిన మహనీయుల జీవితంలో ఆ వెలుగు గాని, ఆ అంతరంగం దేశంకోసం అనుభవించిన ఆ వీరనారికి మరొకసారి జోహార్లు చెప్పడంద్వారా ఆమె ఋణాన్ని కొంతైనా తీర్చుకుందాం.

పేద, త్యాగాలు, కష్టనష్టాల తన్ను సుఖ మెరుగని జీవితం ఆమెది. పదవులైనా, పరాభవాలైనా, కారాగారమైనా తన్ను అనంతమయమైన పోరాట జీవితంలో ఆమె, సవాళ్ళ స్వీకారమూ, పోరాటపు విజయమూ తన్ను నిరంతర ప్రవాహక జీవితంగానే ఆమె. పోరాటాన్నే జీవన విధానంగా చేసుకున్నది, అందులోనే పెరిగింది, అందులోనే ప్రజల హృదయాలను చూరగొన్నది, అందులోనే సాహసవంత ప్రజలకు సహాయంచేసి స్ఫూర్తిని పొందగలిగింది, అందులోనే, కీర్తిశిఖరాలను అందుకున్నది, అందులోనే ప్రాణార్పణ చేసింది. ఆమె జీవితం ధన్యం; ఆమె కీర్తి అజరామరం.

ఆమెజీవితంలో విజయాలను విపత్తులను; పతనాలను పతాకోన్నతులను; సంతోషాలను విషాదాలను; అభినందనలను అవమానాలను అన్నిటిని అనుభవించింది భరించింది; దేనికి పొంగకుండా క్రుంగకుండా, పరిస్థితుల నుండి పారిపోకుండ కొండవలె నిలిచి ఎదుర్కొన్నది: ఆమెది గుండెధైర్యం, తెగువ. ఆమె వ్యక్తిత్వం అద్వితీయమైనది; ఆమె నాయకత్వం అసాధారణమైనది.

ఆమె కేవలం ఆదర్శవాదికాదు; ఊహాజగత్తులో విహరించలేదు. వాస్తవికదృష్టికలిగిన రాజకీయవాది. 'ఇజా' లను ఇజారాకు తీసుకోకుండా, రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థికస్వాతంత్ర్యంగా కొద్దిపాటిగానైనా పేద ప్రజలకు అనుభవంలోకి తెచ్చిన ప్రధాని ఇందిరాగాంధీ. ఆమె వేసిన పునాదుల మీదనే, ఆమెచూపిన మార్గంలోనే సంక్షేమానికి పరిగణించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతూ అభివృద్ధిచెందిన దేశాల సరసన భారతదేశానికి సమున్నతస్థానం లభించింది. నవభారతానికి జవహర్లాల్ నెహ్రూ పునాదివేస్తే, దానిమీద దివ్యమైన భవనాన్ని నిర్మించిన ఘనకీర్తి ఇందిరాగాంధీది.

ఆమెలో లోపాలు లేకపోలేదు; ఆమె సర్వప్రియురాలు కాదు. ఎన్నో గడ్డుసమస్యలను, సవాళ్లను ఎదుర్కొన్న ఇందిరాగాంధీ; పంజాబ్ వంటి సమస్యలను పరిష్కరించలేక పోయింది; చివరకు ఆ సమస్యకే ఆహుతి అయింది. సమస్యల పరిష్కారంలో ఆమె మార్గమే భిన్నం; దేశానికి ఆమె ఎంతో సేవచేసింది; భారత కీర్తిప్రతిష్ఠలను అంతర్జాతీయ గగన వీధిన రెపరెపలాడించింది. వారసత్వంకంటె దేశానికి ఆమెచేసిన మహోపకారం, రాజీవ్‌గాంధీవంటి ప్రతిభావంతుడైన ప్రధానిని దేశానికి అందించి పోవడం.

ప్రథమవర్ధంతి సందర్భంలో ఆ వీరమాతకు, దేశనేతకు మరొకసారి సంస్మరిస్తూ జోహార్లర్పిస్తున్నాము.

జమీన్‌రైతు

1-11-1935

వెండి విమానం

జమ్మూ, కాశ్మీరము మహారాజా గారికొక విమానము ఇంగ్లండులో చేయబడి యీ నెలలో ఇండియాకు పంపబడనున్నది. ఈ విమానము పలు భాగములకు వెండితో చేయబడినది. గంటకు 160 మైళ్ళు పోగలదు.

టెంకాయచెట్టు చక్కగ చేయనందుకు కేసు

కుంభకోణం మునిసిపాలిటీ కమిషనరుగారు రేటుపేయర్సు ఒక స్త్రీ టెంకాయచెట్టును సంకర చేయకుండా చక్కగా పోషించుకుంటూ చేయనందుకు నోటీసు పంపిరి. ఆమె అటు చేయక తప్పించుకొనుచుండుటకు మునిసిపాలిటీవారిచే ప్రాసిక్యూషను చేయబడెను. కేసు త్రోసివేయబడెను.

50 ఏళ్ల క్రితం ఈవారం

ఆడపిల్ల మగవాడగుట!

పర్లాకిమిడి సంస్థానంలో విజయనగరంలో నొక ఆడపిల్ల కొన్నాళ్ల క్రితము రోగిష్ఠియై తర్వాత మగపిల్లవాడుగా మారెను. 6 సంవత్సరముల క్రితం పిల్లకు 18 యేట పెండ్లి యాయెను. ఇప్పుడు మగపిల్లవాడుగా మారెను. పిల్లకు పెండ్లి చేసినవారు భయపడి పుట్టింటికి పంపివేసెను. పిల్ల తండ్రి చదివించుచున్నారు. కాని మగపిల్లల లేకట. పిల్ల ప్రస్తుతము మగవాడుగా మారినందున అత్తవారు హక్కు దారు లగుటకు వీలున్నదో లేదో అందు వలన విచారించుచున్నారు.

విజయనగరం జమీన్దారి

విజయనగరం జమీందారుగారు సొంతాలకు అసమర్థులు కాకుండ యున్న ఎస్టేటును కోర్టు ఆఫ్ వార్డ్సు వారిచేతికి క్రింద నుంచుటకు ప్రభుత్వమువారు నిశ్చయించినట్లు గత నెలలో ప్రకటించబడెను. —

బ్యాంకుల దోపిడీకి హైకోర్టు అడ్డుకట్ట!

బ్యాంకులలో అప్పులిచ్చే గ్రామీణ రైతాంగానికి, ఇటీవల రాష్ట్ర హైకోర్టు తీర్పు ఊరటకల్గిస్తూంది. రుణ గ్రహీతలపైన పీనల్ వడ్డీ వేయకూడదని ఆయన స్పష్టంగా ఆదేశించారు. బ్యాంకింగు రంగంలో క్రమబద్ధీకరణ చట్టాన్ని న్యాయమూర్తి శ్రీ పి. ఎ. చౌదరి కొట్టి వేస్తూ వెలిబుచ్చిన అభిప్రాయాలు ఎంతో సామాజిక స్పృహతో కూడుకొని వున్నాయి. గ్రామీణ ఆర్థికవ్యవస్థ ఒక ప్రత్యేకస్థాయిలో కొట్టుమిట్టాడుతున్న దని ఆయన వెలిబుచ్చిన అభిప్రాయం నూటికి నూరుపాళ్ళు నిజం.

అప్పు సక్రమంగా తీర్చింది సంపూర్తిగా చేతికివస్తే రైతుకు కూడుగుడ్డకు మాత్రమే సరిపోతుంది, వ్యవసాయ వృత్తిలో ఆదాయం అంతంతమాత్రంగా వుంటుంది, బ్యాంకులో అటెండరు స్థాయి ఉద్యోగితో పోలిస్తే, 50 ఎకరాలపెద్ద కలిగిన వ్యవసాయ కుటుంబం ఆదాయం సరిసమానమౌతాయి. అంతటి అధమస్థాయికి దిగజారిపోయింది వ్యవసాయ వృత్తి.

ఈ పరిస్థితులలో, తెచ్చుకున్న అప్పుకు మూడునెలలకు ఆరునెలలకు చక్రవడ్డీలు కలిపి కాబూలీవాలావలె దోచుకుంటున్న బ్యాంకులనుండి, రైతులకు ఈ తీర్పు ఉపశమనం కల్గించగల దనే ఆశించవచ్చు.

కలివెలపాళెం-పి. వెంకటకృష్ణారెడ్డి

ఇసుకబండ్లపై కాంట్రాక్టర్ల దౌర్జన్యం

నెల్లూరులో పదులు, వందల మంది ఇసుక తోలుకొనిపోయే రెండెడ్ల బండ్ల వారినుంచి కాంట్రాక్టర్లు దౌర్జన్యంగా డబ్బు వసూలు చేస్తున్నారు. ఇది చాలా అక్రమం, అన్యాయం. కాబట్టి మైనింగు శాఖ, నెల్లూరుజిల్లాకోవి పదులు, నేటినుంచి ఇసుక రీజెన్సీకూడదని, బండ్లనుంచి డబ్బు వసూలు చేయకూడదని ఉత్తర్వు చేసింది.

కాని పాత కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై బండ్లవారిని ఇంకా పేడిస్తున్నారు. ఉన్నతాధికారులు స్థానిక ఉద్యోగులపై విచారణజరిపి, ఈ దౌర్జన్యాలను నిలిపివేయాలని మా కోర్కె.

నెల్లూరు —టి. సుబ్రహ్మణ్యం
అధ్యక్షుడు,
నెల్లూరు బండ్లసంఘం.

స్టోన్‌హౌస్‌పేట ట్రాఫిక్ రద్దీ!

నెల్లూరు, స్టోన్‌హౌస్‌పేటలో రోజు రోజుకి ట్రాఫిక్ రద్దీ దుర్భరంగా, దుస్సహంగా పెరిగిపోతూంది.

కిరాణా కొట్లకు స్టోన్‌హౌస్‌పేట కేంద్రప్రధానవీధి, టౌనులో అన్నిరోడ్లకంటే విశాలమైనది,



సప్పంలవీధి, పాతవీధి, లక్ష్మీపురంలోని వీధు కూడా విశాలమైనవే. కాని, రోడ్డు కిరువైపులా వ్యాపారస్థులు సామానులు, చెత్త చెదారం, లారీలు బండ్లు ఆక్రమించి నడవడంలో అవి కాస్తా ఇరుకై పోతున్నాయి. పైగా రిక్షాలు ఆ పక్క ప్రవాహంలో, టౌను బస్సులు అటు మధ్యగా దూసుకుపోతుంటే, పాదచారులు గుండెలు గుప్పిట పట్టుకొని పోతున్నారు.

పోలీసులు మాత్రం పిచ్చిచూపులు చూస్తూ నిలబడి వుంటున్నారు. వారి మామూళ్లు వారికి దొరికితే చాలన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇంతటితో ఆగినా ఓకే. అధికారులంతా నైతికంగా చూస్తున్నారు. కోర్టునగరాన్ని ఆక్రమించుకునిపోయే లారీలు, బండ్లు వారికి

—[illegible]

గూడూరులో రెండు కలరా చావులు!

గూడూరు టౌనులో కలరామహమ్మారి విస్తృతంగా వ్యాపిస్తోంది. వీరారెడ్డిపల్లె, దుర్గానగర్ హరిజనవాడల్లో ఇది మరీ ఎక్కువగా పోతవల్ల ఆరోగ్య శాఖాధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ఇద్దరు మంది కలరావ్యాధిపీడితులు ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో ఇద్దరిని ఆ మహమ్మారి బలితీసుకుంది; వివరాలు తెలియలేదు. అధికారులు ఈ ప్రాంతాల్లోని హరిజనులకు వ్యాధి నిరోధకటీకాలు వేశారు. రాత్రింబవళ్ళు పనిచేశారు.

గూడూరు హరిజనవాడలోని మాయా బజార్ కూరగాయలమార్కెట్ దారుణ దుస్థితిలో వుంది. ఎటుచూసినా మురికి, అగంపయం. పైగా కూరగాయలలో కూడా అక్రమసేంద్రీకరణలేదు. పరిసరాలు ఇంత అనారోగ్యంగావుంటే, రోగాలు రావా? అధికారులు మున్సిపల్ మార్కెట్‌ను శుభ్రపరచడం అవసరం.

జిల్లా వార్తలు

జిల్లాలో కొత్తగా ఏడుగ్రామాల్లో కోర్టులు

జిల్లాలో ఏడు చోట్ల కొత్తగా కోర్టులు నెలకొల్పుతున్నారు. ఈమధ్య గూడూరు సబ్‌కోర్టు భవనాన్ని శంకుస్థాపించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. భాస్కరన్ చెప్పారు. నాయుడుపేట, రాపూరు, పొదలకూరు, వింజమూరు, వాయుకుపేట, ఉదయగిరి, బుచ్చిరెడ్డిపాలెంలలో వీటిని నెలకొల్పుతున్నారు.

—కావలి 8 వ పేజీలో



27 తేది వెంకటగిరిలో ఎండిన వేరుశెనగ మొక్కలను పరిశీలిస్తున్న కేంద్ర కరువు బృందం సభ్యులు ఎ. జయశంకర్, హెచ్. ఎన్. భాటియా, కలెక్టర్ జన్నత్ హుసేన్, జి. ప. ఛైర్మన్ డాక్టర్ బాలచెన్నయ్య, నెలికం శంకరరెడ్డిగారలుకూడా చిత్రంలో వున్నారు.

ప్రకృతి రైతును తడిగుడ్డతో గొంతు కోస్తూంది!

ఉత్తరయాది గంట ఎర్రాప్ర : గాలి రైతాంగం ఏదో ఆశతో ఎదురుచూసింది. ఇప్పుడు ఉత్తర హస్తకూడా వెళ్ళి యాను; ఉత్తరాత్తే పైరు దిముకు చేసింది రాకుండానే; స్వాతికూడా పోతోంది. గాలి వకుంరేవ్వరికి మన స్సింకా కలగలేదు. జిల్లా మొత్తం నిరామయమైన ఎడారివలెవుంది. మెట్ట కాలువులేకాదు డెల్టా ప్రాంతంకూడాదాహంతో అల్లాడిపోతూంది.

అసలు వాన లేకున్నా ఒకకకః గత సెప్టెంబరులో కురిసిన వానకు డెల్టా రైతులు ఆశలు వదలటాయోవు లేకుండా నాట్లు వేశారు. మొలకలెత్తాక వరి, వర్షాలుగు రూపాయలవరకు ఖర్చు చెల్లించి, పోటాపోటీలుగా పూర్తిచేశారు. ఆనే, చెరువుల్లో, కాలువల్లో మిగిలిన కొద్దిపాటి నీళ్ళు వరిపోయింది. ఇప్పుడు చుక్కనీరులేక, పచ్చగా ఎదుగుతూ, పిలకలు పెట్టాల్సిన పైర్లు నీటిలేక ఎర్రగా ఎండిపోతున్నాయి. నీటైనా లేక, ఎండిపోయిన పొలాల్లో, గొంతు తడుపుకున్నారు; లేదంటే నెత్తిన చేతులు పెట్టుకుంటున్నారు. ఈ తీరుగా కలువ దుబ్బులు దుబ్బులుగా పెరిగిపోతూంది. ప్రకృతి తడిగుడ్డతో రైతాంగం గొంతు కోస్తుందా అనిపిస్తున్నది.

ఇంకొకవైపు రాష్ట్ర ప్రభుత్వం, అవసరమైన పట్టించుకోవడంలేదు. ఎన్. టి. ఆర్. ఆయన ప్రభుత్వం దృష్టి అంతా, మండలాలు, పార్టీ శిక్షణా శిబిరాలపైనె కేంద్రీకరించబడివుందికాని, రైతులు, వారి కడగండ్లను పట్టించుకోవాలన్న ధ్యాసే వున్నట్లులేదు.

గతనెలలో కరువుపీడితులవుగా రాష్ట్రం కరువుపరిశీలనబృందం ఒకటి వచ్చింది; దానివల్ల ఏ విధమైన లాభం. మొన్న 27 తేది కేంద్ర కరువుబృందం వక్కట్లకు వచ్చింది. అదీ నామమాత్ర పరిశీలనే. వారిమువచ్చింతా తిరుమలవెంకన్న పైన లగ్నమైవుండి ఎప్పుడెప్పుడు స్వామివారి దర్శనం చేసుకుని, రేపటి గుంటలో విమానమెక్కాదామా అన్న తొందరేతప్ప, ఇక్కడి రైతాంగం కడగండ్లు విపులాలు వినాలనుకుంటామన్న తలంపే వున్నట్లు కన్పించలేదు.

కేంద్ర ప్రభుత్వంలో జాయింట్ సెక్రటరీ హోదా కలిగిన ఎ. జయశంకర్, హెచ్. ఎన్. భాటియా నెల్లూరు కరువు బృందం సభ్యులు మొదట రాపూరుకు వచ్చారు. ఒకరిద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, జిప ఛైర్మన్, పంచాయతీ సమితి అధ్యక్షులు వారికి ఎదురుకోలు పల్కి, ఓపికగా కరువు కడగండ్లు వివ

వికృత రూపం ధరిస్తున్న కరువు పరిస్థితి!

రించారు. కలెక్టర్ శ్రీ జన్నత్ హుసేన్ జిప ఛైర్మన్ డాక్టర్ బాలచెన్నయ్య, ఉదయగిరి సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి విడివిడిగా వినతిపత్రాలు సమర్పించారు. తర్వాత కరువు బృందం వెలికల్లు, పుంగోడు, మిట్టపాలెం దక్కిలి, వెంకటగిరిగ్రామాలను సందర్శించి, ఎండిన నారుమళ్ళు, చెరువులు, వండని చేనికపగాదివంటలు పైపైన చూశారు.

కలెక్టర్‌గారు, తన నివేదికలో కరువు పరిస్థితిని స్పష్టంగా, సూటిగా వివరించారు. 1982 నుంచి జిల్లా ప్రతిఏడాది కరువుకు గురౌతూవేవుంటది. ఈ ఏడాది అక్టోబరు 21 తేదివరకు కేవలం 316 9 మి. మీ వర్షం మాత్రమే కురిసిందని (ఈమధ్యకాలంలో సాధారణ వర్షపాతం 600 మి. మీ.) కనిగిరి, కర్వెట్టి పల్లి, నెల్లూరు చెరువులుకూడా పడిపోయాయి. ఆ 80 వేల 554 హెక్టార్లలో సాగు కావలసిన వరి, కేవలం 66 వేల హెక్టార్లలోనే సాగుచేసినప్పటికి నీరు లేక ఎండిపోతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. కరువు నివారణకు 10 కోట్లు కావాలని అడిగారాయన.

జిల్లాలోని మొత్తం 1978 చెరువుల ఎండిపోయి వున్నాయట; వీటిలో నగ భాగంపైగా గత తుపానుకు గండ్లుపడి వున్నాయట. వరదనష్టం పీవ్రతిలేక ఉదయగిరి ఆత్మకూరు తాలూకాలలో 300 చెరువుల వరకు వచ్చాయని కలెక్టర్ నివేదికలో పేర్కొన్నారు.

31 తేది రాత్రి జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలోకూడా శ్రీ జన్నత్ హుసేన్ కరువు పరిస్థితి విషాదంగా, విస్తృతంగా వుందని వర్ణిస్తున్నారు. కేంద్రబృందం సభ్యులకూడా పరిస్థితి విషమరూపం దాల్చిన విషయం అర్థం చేసుకున్నారని, చెప్పా. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పుడు కేవలం 14 వందలాంతే కరువుప్రాంతంగా ప్రకటించి వున్నటికి, తన విజ్ఞప్తి మేరకు త్వరలోనే జిల్లా అంతటినీ కరువుకు గురైనట్లు గుర్తించగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు.

జిల్లాలో కరువు పరిస్థితి ఇకి. ప్రభుత్వం గాని కేంద్రం సహాయం కనం మిసమేషాలు లెక్కపెట్టకుండా తక్షణం సహాయకార్యక్రమాలు ప్రారంభించకుంటే, మెట్టతాలూకాల్లో ప్రజలు వలసపోక తప్పదు; డెల్టాప్రాంతాల్లో రైతులకు నెత్తిన గుడ్డవేసుకోక తప్పదు.

—

నెల్లూరు ముచ్చట్లు

విహారి్మకుడు

శ్రీనివాసులు రెడ్డి

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు నేడు నెల్లూరికి మళ్ళీ రెవిన్యూ మంత్రి అవుతున్నట్లుంది. నెంలో వక్కంటోజులు నెల్లూరులోనే గడుపుతున్నారు. జాగ్రత్తల్లా కోకిలట్లు!

ఈ నెంలో ఇది నాలుగోసారి ఆయన నెల్లూరు రావటం. 1 వ తేదీ ఉదయం వచ్చారు; 3 వ తేది రాత్రికి రైలెక్కారు. అసలు మంత్రివర్యులు తమ హెడ్‌క్వార్టర్స్ హైదరాబాదు నుంచి నెల్లూరుకు మార్చుకోవటం ఆయనకు శ్రమ తగ్గిస్తుందేమో!

నాట్లు ఎండిపోతున్నాయి!

నెల్లూరు జిల్లా రాం తక్కువ వర్షపాతం జరిగింది; పెన్నార్ సంగం బ్యారేజీ కింద, కాల్వంలో వస్తున్న కొద్దిపాటి నీటితో వన్న మిగిలినవి ముఖ్యంగా నెల్లూరు తాలూకాలో ఎండిపోతున్నాయి.

ప్రకాశం జిల్లా రైతులు కొమ్మినేని రోజా రైతుల శాస్త్రి కిసానా చిట్టి రాం లేదు. రామ రామ ఇదేమి కాలం!

ఐదేళ్లకు పనిచేసిన ఆశీస్సులు.

1980 లో సమర్థులైన శ్రీ ఆనం వెంకటరెడ్డి గారు చేయడానికో, మరెందుకో అనేది ఎం. ఎల్. ఎ. లు, సుందర రామయ్య, మరో నాయకులు గంధం సంజయుగాంధీ సన్నిహితుడైన శ్రీ జగదీశ్ టైట్లర్ చేత తీర్థయాత్రలు చేయిస్తూ వారి అన్నవారికూడా తీసుకువచ్చి కామాక్షితాయి ఆశీర్వాదాలు ఇప్పించారు. ఆమె అర్థ హృదయంతో ఆశీర్వదించిందో ఏమో గాని, ఐదేళ్ళ తర్వాత గాని టైట్లర్ కు పదవీయోగం కలుగలేదు; ఇటీవలనే విమానయాన శాఖ కేంద్రంలో మంత్రిగా తీసుకోబడినారు.

ఆ సందర్భంలో ఇప్పుడెందుకు వచ్చిందంటే; విమాన మంత్రి తనకు తెలిసిన వారు కాబట్టి నెల్లూరుకు వాయుదూత్ సర్వీసు నడిపించడానికి ప్రయత్నించాలని కాంగ్రెస్ సుందరరామయ్య మొన్న నెల్లూరుకు వచ్చినప్పుడు ఈ సందర్భంలో కలెక్టర్ శ్రీ జాన్ హుసేన్ ను కలుసుకుని చర్చలు జరిపారు. దక్షిణాదికే కోస్తా కాని పూర్తిగా నెల్లూరుతో "ఏర్‌స్ట్రిప్" వున్న ప్రదేశం అనువైనదేమీ లేదు. కలెక్టరు గారు కొత్తవారు కాబట్టి ఆయనకు అసలు అటువంటిదున్నట్లే తెలియదు. క్రింద మీదా పడి సుందర్ ప్లాన్ తెప్పించి చూస్తే దాంట్లో కనపడిందట. అవసరమైతే దాన్ని ఉపయోగించవచ్చునన్న సుందరరామయ్య ముందుగా ఉన్నదాన్ని చూపిస్తే బాగుండేది.

యుద్ధకాలంలో రైల్వే లైను కు దూరంగా ప్రస్తుతం భక్తవత్సల నగర్-వేదాయపాళెం స్టేషన్ల మధ్య ప్రదేశంలో ఏర్‌స్ట్రిప్ వుండేది. విమానాలు గిర్రా చూస్తూ వుండేం కాదుకాని; గుడారాలు, ఇసుకపట్టి ప్రదేశంలో వాహనాల రాకపోకలకు నేలమీద వుపయోగించే ఇనుప మెష్ పరచబడి వుండేట్లు జ్ఞాపకం. అంతవరకు వదిన్నట్టుకాని ఆ ప్రదేశము; ఆ వ్యక్తము గుర్తుండదు.

చిన్న విమానాలు దిగడానికి అనువుగా పనికొచ్చేదైతే ఇప్పుడు దాం అను కూలం. జనార్దనరెడ్డి ఈ వాయుదూత్ సర్వీసుకోసం తాను మంత్రిగా వున్నప్పటినుంచి ప్రయత్నిస్తున్నారు; టైట్లర్ కు ముందు విమానశాఖను నిర్వహించిన మంత్రితోకూడా ఈ విషయం మాట్లాడారు. టైట్లర్ తో సుందరరామయ్య పరిచయముండటం నెల్లూరుకు వాయుదూత్ సర్వీసు తేగలిగితే మంచి సంతోషమే.

పోలీసు వర్గాల-పత్రికల బాయ్‌కాట్

నెల్లూరులో 27 వ తేదీ జరిగిన జిల్లా పోలీసు క్రీడోత్సవాలను, డి. ఐ. జి. శ్రీ రామస్వామి వర్గీయులు నెల్లూరు పత్రికావిలేఖరులు బహిష్కరించారు.

ఉదయం దినపత్రికావిలేఖరి శ్రీ కె. కమలయ్యను పోలీసు స్టేషన్లో అవమానించడమేకాక, వేధింపులకు గురిచేయడం, లోగడ ఇతర పోలీసు అధికారులు కూడా పత్రికలపట్ల తరచు అనుచితంగా ప్రవర్తించడానికి నిరసనగా ఈ బాయ్‌కాట్ జరిగింది. ఆ యా అధికారులలో ఉన్నారు, పలువురు లేరు.

నవంబర్ 1 లోగా 4 కోట్లు అప్పులు

ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవం సందర్భంగా జిల్లాలో 5948 మందికి 4 కోట్ల 10 లక్షల రూపాయల అప్పు ఇవ్వాలని సంకల్పించినట్లు కలెక్టర్ శ్రీ జాన్ హుసేన్ 31 వ తేది రాత్రి పత్రికలవారికి చెప్పారు. ఇందులో కోటి 88 లక్షలు సబ్సిడీ. 42 లక్షల 50 వేలు మార్జిన్ మని 2 కోట్ల 30 లక్షలు బ్యాంకు అప్పు. ఈ పేదలకు అప్పుల పంపిణీ లక్ష్యంలో 75 శాతం దీనితో నెరవేరుతుందట.

కవికోకిల జయంతి

కవికోకిల దువ్వూరు రామిరెడ్డి 90 వ జయంతిసభ 9 వ తేది సాయంత్రం టౌన్ హాల్ లో జరుగుతుంది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయపు ఆచార్య కొలకలూరి ఇనాక్, దువ్వూరు రామిరెడ్డి విజ్ఞానసమితి పక్షాన సన్మానం స్వీకరిస్తారు. అధివక్త శ్రీ పి. వి. రెడ్డి కవికోకిల జీవితాన్ని వివరిస్తారు; విజ్ఞానసమితి అధ్యక్షులు అడ్వొకేటు శ్రీ పి. వి. వనజారెడ్డి స్వాగతిస్తారు. అందరూ ఇదే ప్రత్యేక పిలుపు.

మరణం

పొదలకూరు మండలపు రైతు శ్రీ దామరవల్లి రంగారెడ్డి (85) 30 వ తేది కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు వున్నారు.

నెల్లూరులో మొట్టమొదటి పెద్ద బాయిల్డ్ రైస్‌మిల్లువారి కుమారులైన శ్రీనివాసులురెడ్డి, రఘురామరెడ్డి, అశోక్ కుమార్ ప్రభృతులు ప్రారంభించినదే.

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	12.00 అ.
పర్వేపల్లి ,,	3. 95 అ.
నెల్లూరు చెరువు	10.95 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు	(9673)	1800-00
,,	(9674)	1850-00
2603		1400-00
ఐ. ఆర్. 20		1400-00
ఐ. ఆర్. 50		1300-00

జిల్లా వార్తలు

(5 వ పేజీ కొనసా)

గూడూరు పరకోట్ల భవనానికి 6 లక్షలా 30 వేలు వ్యయమౌతుందట ఈ సభలో శ్రీ చిన్నారావుతో పాటు, న్యాయమూర్తి శ్రీ శివరామిరెడ్డికూడా పాల్గొన్నారు. నెల్లూరు అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ ఎ. వెంకటరెడ్డి, జిల్లాజడ్జి శ్రీ జి. శివసాంబమూర్తి తదితరులు మాట్లాడారు, న్యాయవాది శ్రీ వీరాస్వామి నాయుడు స్వాగతపత్రం చదివారు, శ్రీ వై. రామారావు స్వాగతం పల్కారు.

జయభారతి హాస్పిటల్ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న స్వామి రంగనాథానంద. వేదికమీద ఎడమనుండి–జె వి. రెడ్డి, స్వామీజీ, నేదురుమల్లి వీరరాఘవరెడ్డి, మాకంరెడ్డి రామరాఘవరెడ్డి (వదే..)

మండలాలు

(మొదటి పేజీ కొనసా)

శాశ్వతమైపోయినట్లే లేదు.

ఇప్పుడు మనరాష్ట్రంలో తెలుగుదేశం నాయకుడు శ్రీ ఎన్. టి రామారావుకూడా సరిగ్గా అదేవిధానాన్ని అనుసరిస్తున్నారా అనే అనుమానం కలుగుతున్నది. రాష్ట్రంపై తనపార్టీకి శాశ్వతమైనహక్కులిస్తూ ఏర్పాటుచేయడానికి ముఖ్యమంత్రి అనేక చర్యలకు గడంగుతున్నారని విమర్శకులంటున్నారు. అందులో గ్రూప్ నాలుగు క్రిందకు వచ్చే వుద్యోగనియామకాలకు జిల్లా స్థాయిలో కమిటీల నియామకం; జిల్లాలవారీ తెలుగుదేశం కార్యకర్తలకు హైకమాండుకో శిక్షణాశిబిరాలు కొన్ని ముఖ్యమైన చర్యలుగా పేర్కొనబడుతున్నాయి.

గ్రూప్ నాలుగు ఉద్యోగాలంటే గుమాస్తాలు, బంట్రోతులు వగైరాలన్నీ దాని క్రిందకే వస్తాయి; అంటే ఏటేట అనేక వేలమంది వుద్యోగాలకూడా దాని పరిధిలోనే వుంటాయి. వీటిని భర్తీచేసే కమిటీలో ఇద్దరు ఎం. ఎల్. ఏ. లకు కూడా స్థానం కల్పించబడింది. ఎం. ఎల్. ఎ. లంటే తెలుగుదేశం పార్టీకి చెందినవారికే నియమిస్తారన్నమాట. ఈ కమిటీల నియామకాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో దాఖలుచేయబడిన రిట్ పిటిషన్లో న్యాయమూర్తులు కమిటీల నియామకానికి ప్రభుత్వానికి అధికారమున్నదని తీర్పుచెప్పారు, ఇందులో రాజకీయపరమైన నియామకం మాత్రం కూడదన్నారు. కమిటీలలో ఎం. ఎల్. ఎ. లకు స్థానం కల్పించడంద్వారా వారికి సంతృప్తి కల్గించడమేకాకుండా, ఏటేట లభిస్తున్న అనేకవేల చిన్న వుద్యోగాలను తెలుగుదేశం అభిమానుల పరంచేయాలనేది ప్రభుత్వ వుద్దేశ్యం. ఆ దుష్పరిణామానికి హైకోర్టు తీర్పు విఘాతం కల్గించింది.

జిల్లాలవారీగా హైదరాబాద్ గండిపేట ఆశ్రమంలో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో జరుగుతున్న బోధన, చెప్పబడుతున్న పాఠాలు పార్టీ పక్షంలోని రాజకీయ విజ్ఞానాన్ని మాత్రమే కాదని అంటున్నారు. ఇప్పుడు రెవిన్యూ మండలాలున్నాయి; రేపు పంచాయతీ మండలాలు రాబోతున్నాయి. పంచాయతీ మండలాలను ఎట్లా ఆక్రమించుకోవాలంటే వ్యూహాలు అక్కడ నేర్పబడతాయ కానిఅంటారు; మండల రెవిన్యూ అధికారులు, ఇతర ప్రభుత్వోద్యోగులందరి ద్వారా 'సహకారం' వుంది. వారిని పార్టీ వ్యతిరేకులెవరైనా వుంటే అటువంటివారి విషయం పైకి ఎట్లా తెలుసుకోవాలో, ఆ సెక్షనుకు క్లాసుల్లో నేర్పబడుతున్నాయని చెప్తున్నారు. అంటే అధికార్లను సాధనంగాకట్టి పార్టీకి దాసులను చేసుకోడానికి పన్నుతున్న వ్యూహాలు పకడ్బందీగా జరుగుతున్నాయనుకోవాలి.

ఇప్పుడే కమిటీలన్నీ తెలుగుదేశం వారితోనే నింపబడుతున్నాయి; తెలుగుదేశం వారిమాటే అధికార్లకు శిరోధార్యం అవుతున్నది; పోలీస్ పూర్తిగా తెలుగుదేశంపక్షంలో వైఖరి వహిస్తోందని అనే ఆరోపణ ఎక్కువైంది. ఈవిధంగా రాష్ట్రమంతా రామమయం కాబోతున్నది.

— —

అమ్మబడును

నెల్లూరు ట్రంక్‌రోడ్‌లో నెల్లూరు పాలెం ఎదురుగా తూర్పువాకిలి కలిగిన కొట్టు అమ్మబడును.

వివరములకు :

ఫోన్: 3795

మా అనుబంధ సంస్థ

రిట్జ్ టైలర్స్

ఆంధ్రాబ్యాంకు ఎదురు మిద్దెమీద

ట్రంకురోడ్ – నెల్లూరు

ప్రారంభోత్సవమునకు విచ్చేసిన శ్రేయోభిలాషులకు, మిత్రులకు

నా హృదయపూర్వక

అభివందనములు

మీ ఆశీస్సులు కోరుకుంటూ

వి. శ్రీనివాసులు

పైరో టైలర్స్

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, కస్తూరిదేవినగర్, డాక్టర్ జగన్మోహనరావుగారి క్లినిక్ కు ముందర ఇల్లు, డోర్ నంబర్ 16/1199 గల 50 అంకణాల స్థలంలో 25 అంకణముల కట్టుబడి గలిగిన మిద్దె ఇల్లు అమ్మబడును.

వివరములకు— వి వి, సుబ్బారావు

రిటైర్డ్ డిస్ట్రిక్టు రిజిస్ట్రార్,

1769/2, రామమూర్తినగర్, నెల్లూరు-524003

PHONE : 4041

మా కుటుంబ సహాయ కారకులు,

మా శ్రేయోభిలాషి, ప్రేమమూర్తి



శ్రీ దామవరపు రంగారెడ్డిగారు

పొట్టెంపాడు

20-10-85 తేది ఆదివారం

స్వర్గస్తులైన సందర్భంలో వారి ఆత్మకు

చిరశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ,

వారి కుటుంబానికి మా సానుభూతిని తెల్పుచున్నాము.

గంగినేని వెంకయ్యనాయుడు-అడ్వొకేటు, నెల్లూరు.

గంగినేని లక్ష్మయ్యనాయుడు-సిద్దనకొండూరు, కలిగిరి మండలం

గంగినేని కొండపనాయుడు - సిద్దనకొండూరు. కలిగిరి మండలం

శివారెడ్డి పద్యాలు

మన ఇందిరమ్మ

మరణపాశిని దగ్గరయ్యె ఘోరమృత్యువింటి
ఇండియావదనిండియుంటిరమ్మ
కన్నుమూసి విందె వెన్నెల తుమ పాలు
ముదోక దర్శినమ్మ ఆంధ్రియాకు!

కంటి వేటుపేరె కార్చిరంపేరు
వర్ధిరగలె, కొండ తెల్లగాలిని
ఇా కిరాతకులగు ఇా వర్ణగూండాల
కేదివటిపె మెంటు, కేడకట్లి!

నిమ్మ నంతరిట్ల విన్నోట మేలాని
దీపపాలి సైనికులిడ్డాలిం
వక్షకోట అంశ్యశాలి పేర్లా కుమ్మారి
కేదివమ్మ. చిరు జ పె పోహార్లు!

రాణి కుపేత కానిక తు కైద
ఆ క సైనిక ప్రాణి బిర్దిగాలి
అవనకవన వ్రత కౌన్సులందియ్య
అందరంతరిర్చి అవనియ్య!

జిల్లా కాంగ్రెస్ (4వ పేజీ తరువాయి)

మాజీ జి.కాం. అధ్యక్షుడు శ్రీ వవ్వేరు వెంకటరత్నం నాయుడు ఆఖరి ఒక తీర్పు చెప్పారు: "నెల్లూరు ప్రతి కాంగ్రెస్‌వాదిలో కొనసాగుతున్నాయి అలెక్కా కొత్త ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా వెంగళరావుగారు అర్హులుకారు. అట్లని ప్రధాని రాజీవ్ గాంధీ ప్రోత్సాహంతో కమలారెడ్డిని పిపిసి అధ్యక్షుడు నియమించారు; దాన్ని మనం అంగీకరించి తీరాలి; గతకమైన ప్రయోగాలని" అని గట్టిగా అన్నారు. జనార్ధనరెడ్డి వి. కంటివరెడ్డి వారి కయితే ఆనతేమీ: మౌన ప్రేక్షకులుగా చూస్తూ వుండిపోయారు; కాంగ్రెస్ అంటే కీచులాట కాని కొత్తగా వచ్చిన పోలీసులు మొక్కపుట్ట ప్రేమమకాని విన్వాకపాటులో వుండిపోయారు.

నావగారి పెరిమింటి; ఈ సమస్యను ఏట్లావరిష్కరిస్తారు అన్నారు అధ్యక్షుడు. తీర్మానం వదమయన్నారు. వెలుగుడు కావనవర్యం పాతమహారాన్ని ప్రతిపాదిస్తూ. వాటి చర్చించి నిర్ణయిస్తే రోలేదా అని జనార్ధనరెడ్డిగారు సూచించారు; అందరూ వదేవముకున్నారు. ఆ కప్పు అంతటితో అణిగింది. సుబ్బారెడ్డిగారివని ప్రతికటించారా అని బయట వచ్చింది.

జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులనుగూర్చి కేంద్రప్రభుత్వానికి నంబరించిన వివేదిక ను శ్రీ సుబ్బారెడ్డి చదివారు. కమిటీ దాన్ని ఆమోదించింది, జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులమీద దొడ్ల కృష్ణ సుందరరామరెడ్డి, యం. రాజమోహన్‌రెడ్డి, వెంకటరత్నం నాయుడు నారాయణరెడ్డి, శంకరరెడ్డి సుంకర గామయ్య పి.వి. శేషారెడ్డి ప్రసంగించారు. నెల్లూరు జిల్లాలో కూడా పెద్దవాళ్లాంటే మేమేమీ లేదని, వాటికంటే అధ్వాన్నమని, దాన్ని విస్మరించవద్దని శేషారెడ్డికోరారు. జిల్లా దీ స్థితిగూర్చి విన్నవించిన ఏకైక వాటి అట! దుర్భిక్షనివారణ కార్యక్రమంలో ప్రభుత్వమాటలకు చేతలకు పొంతన లేకుండావుందని నేతలందరూ విమర్శించారు. కేంద్ర బృందం పరిస్థితులను సరిగా పరిశీలించలేదనికూడా ఫిర్యాదు చేశారు. తీర్మానాల ప్రయోగం లేదని, ప్రత్యేకమైన అవసరమని ఒకసభ్యుడు మాటిచ్చారు; ఈ వాక్యం తరువాత వాన్ని మాడుకొని కర్తవ్య నిర్ణయం దిగకం బాగుంటుందని శ్రీ జనార్ధనరెడ్డి చెప్పారు. జనార్ధనరెడ్డి జిల్లా దుర్భిక్ష పరిస్థితినే కాకుండా, రాష్ట్ర సమస్యలను కూడా సమీక్షిస్తూ, కాంగ్రెస్ సంఘాలు దైనందినంగా జరిపేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పా, సేవా విధానం...

దుర్భిక్ష నివారణాందోళన సందర్భంలో అధ్యక్షుడు "ఆశీవత్" ప్రతిపాదన అందరూ వ్యతిరేకించారు. విజయవాడ జిల్లా సింగరి దళితకాన్ హత్య, కరకచేడు మారణకాండ పై పోలీస్ దౌర్జన్యాలను నిరసిస్తూ తీర్మానాలు గావించబడినాయి. కృష్ణపట్నం ఓడరేవును వెంటనే అభివృద్ధి చేయవలసిందిగా కోరుతూ శ్రీ కె. వి. రెడ్డి ప్రతిపాదించిన ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఇదంతా జిల్లా కాంగ్రెస్ కొత్త కార్యవర్గ ప్రథమ సమావేశపు వార్తా విశేషాలు. కావలి కలహవరేముందే సమావేశం ఏమి కర్తవ్యం చేసే అన్నట్లు చెప్పింది. —మా. వి.

జనవాణి
(8 వ పేజీ తరువాయి)

కనపడవు; ఒక్కొక్కటి సైకిల్ ఎనికె రావు, సైకిళ్ళని పెరక్కపోతున్నారు.

టౌన్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎస్. పి. గారు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నారు. ఆయన దృష్టిలో ఈ ట్రాఫిక్ అరణ్యం పడలేదా? ఆ అరవిని ఏలుతున్న వారికాని ప్రాణాపాయంగా నిర్వహిస్తూ, వెలుగుతున్న మాటోటి చిరుతీసుల కట పడలేదా?

నెల్లూరు —బి. రమణయ్య

గ్రంథ సమీక్ష
(4వ పేజీ తరువాయి)

భావవిహంగం ఎంత ఎత్తు ఎగిరిందో పాఠకులాహింద వచ్చింది. ఎంతచక్కని భావం, "మానవోదయము" ఎంతచక్కని శీర్షిక. మానవ + ఉదయము: మానవుని యొక్క ఉదయమని అర్థము. మానవ + ఉదయము: మా మానవము యొక్క ఉదయమనియు అర్థము. అట్లే మానవపాటవము మా-నవపాటవము అను పదంకూడా. "మానవోదయం" అనే గేయంలో "మానవులు మహామానవులు కావాలె. దివ్యమానవులుకావాలె. అమృతపుత్రులు కావాలె, అప్పుడే దివ్యనవోదయం, దివ్య మానవోదయం జరుగుతుంది" అంటారు! ఈ పంక్తుల దేనివనపుడు కవి ఎంత మానవాభ్యుదయ కాంక్షియో తెలుస్తుంది. కష్టాలు సహజంగా స్వేచ్ఛ వేయును, కష్టాలు భావకాలుకాలమునయివని కష్ట వంటకములో అందంగా ఉంటాయి గంటు, కాని వారు బంధములో యుములు. "ఆలస్య విహారమువేసే విహంగాన్ని, వనంలో బంధిస్తేట్లా. వారెక్కడు దాలదుకోలు, ప్రపంచమే వంకాయిల పాలుపోట్లు గోటాల" అనే గీతాల

రెడ్డిగారు ఈ దేశంలో సహజ ప్రవృత్తి అయిన స్వేచ్ఛా ప్రియత్వమును చాటిచెప్పారు. కావ్యం విశ్వశ్రేయస్సు కొరకు రచించబడును. జగద్ధితంకొరకు కావ్యం రచింపబడును. బుద్ధుడు, గణపతి నిమజ్జనోత్సవాలందు జరుగు పోరాటలని, ప్రాణులని కాటిలా మానవ మారణహోమం చూసి కవి హృదయం ద్రవించింది, కవితారూపంలో ప్రవహించింది. దానిని చూచినపుడు రెడ్డిగారికి కురుక్షేత్ర యుద్ధం జ్ఞాపకం వచ్చింది. ఆ అందికను "కురుక్షేత్రం" అని నామకరణం చేసినారు. అందులోనివి రెండు చరణాలు చూడండి–

"ప్రజా పక్షము లేకుంటే బాగుండు
పోలీసుకాల్పులు లేకుంటే బాగుండు."

ఈ పాదాలు కవి ఎంత శాంతి ప్రియుడో తెలుపుతున్నవి. కవి ఒక పర్యాయం వివిధిగా పాడిపాడిమాటలతో చెప్తాడు. 'మహాత్ముల పాడిచే మా ద్యతు కూడా ఉత్తరాదికి దక్షిణాదికి వ్యాప్తికి పెరిగారు, మందిరంలోని దేవుడు ఆకలిని ఆవరించాలతో పూరేగింపుకు పోరాడు' అనుగేయం మామూలుగా సాధారణ వాక్యంలాగా సాగింది. భావం మాత్రం మధురంగావుంది. భావ చక్కగావుంది. అట్లే చెప్పదగినదియే మరొక "వెలుగులు" అనే గేయంలో "ఏ పేద పేదరికం రాకుండా వుంటుందో పరిమిత పంటకు చైత్ర ఒక్కడనో జ్యోత్స్న వివాహం కరవు పూర్తిమనో"– అంటాడు.

'గంగా ప్రవాహం' అనేగేయంలో; "ప్రకోపిస్తే మందమలయ మారుతమే రుద్ర రూపు ప్రళయంతరంగ సముద్రవతకివేదిక పై వర్తిల్లే తరంగ నల్లవమే ఉత్పత్తి విలోలకల్లోలమే"—అంటాడు. ఇది రెడ్డిగారి సంస్కృత సమాసవిన్యాస చాతుర్యానికి మచ్చుతునకలు. "పెదవులు నంచిలో మాటలు దాచావు" అనేపంక్తి వింత అయితే కప్పుకున్నాయి. "శక్తి శైలాల్లో పూగేసే విత్తడిలువి మొదలయిన చరణాలు శిష్యుల జ్ఞాపకం వస్తాయి. మానవుని అనుభూతి అనంతమైన కాంతిపుంజం. కవి కామపొందిన అనుభూతిని కవితగా పెంచుతారు. అనంతమైన కాంతిపుంజంలోని ఒక కిరణమే కవితలో ఒక చరణమవు

తుంది. రెడ్డిగారి జీవితాన్నిగురించి "జీవితం ఎంత కష్టాలమయం, అను భూతుల ఎన్ని అకాంక్ష పరిమళాలు, మనం బానిసయ్యగలిగినదేమి? మంచి స్మృతి మరణం పిలాటం తప్ప" అంటారు. మానవుని పుట్టుకతోవచ్చిన అధరుణ మరణం. ఎంత అర భూమిక చెప్పిరాదు? కాలంలో ఎన్నో సమస్యలు వస్తూవుంటాయి, సమస్యలకు భయపడి పారిపోరు, సమస్యలమీద తిరుగబడు. తిరుగుబాటే జీవితం వసంత శేషవనంలాంటిది, బ్రతుకుచూపి భయపడుట వివేకం కాదు. దీనినే శ్రీ గోపాలరెడ్డిగారు ఈ భావాన్ని ఎంత అందంగా చెప్పినారో.

"బ్రతుకు ఎడారుల్లో
సమస్యలు కోరేకపరి తరుముతాయి
వెరిగెత్తి ఎక్కడికిపోతావు
ఎదురుతిరిగి పోరాడేవైతే"—అంటారు, ఇది కవి సమాజానికిచ్చిన మధురమైన సందేశం.

గోపాలరెడ్డిగారి కలంనుండి వెలువడిన "మంచుముత్యాలు" పాఠకులు మనసులకు మధురానందాన్ని కలిగించగలవు. రెడ్డిగారికి ఎన్ని వ్యాపకాలున్నా కవిత్వం రాయాలనే జ్ఞాపకముంటుంది.

పంచాంగం

విశాఖకార్తె

6-11-85 తేది బుధవారం ఉదయం 9-06 గంటలకు విశాఖకార్తె ప్రవేశం, అల్పవృష్టి.

ముహూర్తములు

నవంబరు 6 7, 14, 16 తేదులలో వివాహములు మరియు గృహవాస్తు శుభ కార్యములు ఆచరించవచ్చును.

నవంబరు తిథులు

2 శని పంచమి పూర్తి.

3 ఆది	పంచమి	ఉ 6-18 గం వ	
4 సోమ	షష్ఠి	ఉ 7-18 గం వ	
5 మంగళ	సప్తమి	ఉ 7-32 గం వ	
6 బుధ	అష్టమి	ఉ 7-19 గం వ	
7 గురు	నవమి	ఉ 6-45 గం వ	
	దశమి	తె 6-06 గం వ	
8 శుక్ర	ఏకాదశి	తె 4-30 గం వ	

—చిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

పినాకినీతీరం

(2వ పేజీ కొరవ)

[illegible]

పదవి ఎంతదైతేనేమి?

[illegible]

కృష్ణారాయ్‌గారూ!

[illegible]

నెల్లూరు జ్ఞాపకాలు

(2 వ పేజీ కొరవ)

[illegible]

నెల్లూరు జిల్లాజడ్జివారి కోర్టులో

O. P. No. 505 of 1985

1) కాకెంపూడి వెంకురెడ్డి 2) కాకెంపూడి పద్మ (పీకు: మైనర్లయినందున వార్ల తల్లి, గార్డియను అయిన కాకెంపూడి పార్వతమ్మ -పిటీషనర్లు

1) కాకెంపూడి రమణారెడ్డి 2) కాకెంపూడి వేణుగోపాలరెడ్డి 3) కాకెంపూడి జక్కమ్మ -రెస్పాండెంట్లు,

జనరల్ నోటీసు

అందరికీ ముఖ్యంగా యావన్మందికి తెలియజేయడమేమనగా. పై నెంబర్ను మైనరు పిటీషనర్ల శ్రేయస్సు నిమిత్తం పై నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పేగూరు గ్రామంలోని పట్టా నెం 20, సర్వే నెం. 287 లోని మొత్తం య. 4-68 సెంట్లలో య. 3.58 సెంట్ల భూమి సదరు మైనర్లకు చెందినది. అమ్మి సదరు క్రయ మొత్తంలో వారి కుటుంబపు ఖర్చులు తీర్చిన పిమ్మట మిగిలిన ధనమును, మైనరు పిటీషనర్ల పేరిట ఏదేని జాతీయ బ్యాంకులో డిపాజిట్టు చేయుటకు పర్మిషను ఇప్పించవలసిందని వార్ల తల్లి గార్డియను అయిన కాకెంపూడి పార్వతమ్మ కోర్టువారిని కోరుచూ పిటీషను దాఖలు చేసియున్నందున ఈ విషయమై ఆక్షేపణలున్నవారు పై కోర్టువారి ఎదుట 18.11.85 తేదీ ఉదయం 10 గంటలకు హాజరై తమ ఆక్షేపణలు ఖర్చుకొనవలెను. వారు చర్యగా నే తెలుసుకోవచ్చును. లేనియెడల కేసు పిటీషనర్లకు తీర్మానించబడును.

-చిల్లకూరు సుందరరామిరెడ్డి

పిటీషనర్ల తరపు అడ్వొకేటు-నెల్లూరు

విజేత -నిజంగానే కుటుంబమంతా చూడదగిన చిత్రం-

ఒక కుటుంబానికి సంబంధించినదే కాదు, కుటుంబమంతా కలిసి చూడగలిగిన చిత్రం విజేత. ఒకేఒక్క స్వల్పమైన సెంటిమెంట్ ఆధారంగా అల్లిన కథే అయినా ప్రేక్షకులను విసుగు వెగటు రానివకుండా, కాలక్షేపం చేయగలిగిన చిత్రంలో.

చికాకులు, ఒకపెద్ద సమష్టి కుటుంబంలో అనివార్యంగా దొంగ మోసే విశాలోగి: ముగ్గురన్నలున్నా, ముగ్గురికూ రేసు పెట్రోలుపాటు స్వార్థమనే దళినంకూడా మితిమీరి, అంతర్గతంగా సహించుకుంటి వారికి తండ్రి స్వాతి మాట ఎదిరించలేకే, తామంతగానే కష్టాల అశాంతులు చల్లగోవాలని అనుమ కోరిక, కొడుకులెవరూ అందుకు సహకరించరు. అత్యంత ఖరీదైన సమస్యల పెద్ద అవరోధమౌతాయి, తండ్రి మాట విస్మరించలేక, ఒక సంపన్నుని కుమార్తెకి తన కిడ్నీ దానంచేసి, ఆ దబ్బు చెల్లెలి పెళ్ళికి అందజేస్తాడు చిన్నబాబు, ప్రతిఫలంగా అందరి ఛీత్కారాలు పొందినవాడే, అతిమానవం అంటు వెటకారం, ఇంతే కథ.

కథలో ప్రత్యేకత ప్రకటించతగ్గ ఆశ్చర్యమైన విశేషత. విమాత్సర్యం ఏమీలేవు: దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి కథనాన్ని నడిపించినతీరు 'విజేత'కు ప్రేక్షకులంత విజయం చేకూర్చిపెట్టింది.

మధ్యతరగతి సమష్టికుటుంబాలలో, దర్శకులు మనస్తత్వ కోణంలను అత్యంత సమర్థవంతంగా ప్రదర్శించాడు దర్శకుడు. ఎక్కడా అతిశయోక్తి లేదు; తక్కువచేసిచూపించలేదు అంత సహజ వాతావరణాన్ని కల్పించి, ప్రేక్షకులం కళ్ళుగుడిపి విరిపాడు దర్శకుడు. కొత్త కోడళ్ళఅహంకారం, అణిగిమణిగివుండే వారిపైనే అందరూ స్వారీచేయాలనుకో వడం, తల్లిదండ్రులపై మమకారం ఉన్నా పెళ్ళాం మోజులో కవనం అణగద్రొక్కి, 'తమ' వంగకే జూసుకునే కొడుకుల చేతకానితనం.... అనవీ మనం నిత్యం మన ఇళ్ళలో ఎదుర్కొంటున్న సమస్యలే!

ఇంతవాగానేవి. రూ మెట్లదిగ్గరకొచ్చే వరకి. పక్షి వ్యాపారం దక్షుడివి అవహింపలనుంటి, వాత్సాయన కామసూత్రాల ప్రాక్టికల్సు, రతిమన్మథుల అవార్డులు వచ్చే షేర్మ్య యని, హీరో యిన్ల అంగాంగాలలోని అందాలను మరీ సొసికీసేసిపాలేస్తున్నారు. దర్శకులు. అసత్యం ఆన్పించదగినోయినా, నగటు ప్రేక్షకుడి వరాలు మెరిపెట్టేంతగా శృంగారకథపాన్ని ఓవర్‌డోస్ చేయడం కోదండరామిరెడ్డి వంటి విజ్ఞత, వైవిధ్యం, సమర్థతకలిగిన దర్శకుడు చేయార్చిన పనికాదు. అందరిమాదిరే, స్త్రీ శరీర సౌందర్యాన్ని ఎరగా పెట్టి కలెక్షన్ల గాలంవేసి ప్రేక్షకుల్ని వలలో వేసుకోవాలనుకుంటే, ఇక ఈయన ప్రత్యేకత ఏముంది?



'సీతాకళ్యాణం'లో బాలకృష్ణ రజని

చిరంజీవి (చినబాబు) నటనలో సాధారణంగా 'అతి'ఎక్కువ; ఇందులో అదిలేదు, చినబాబు లవర్ ప్రియగా భానుప్రియ, వదినగా శారద చక్కగా నటించారు. సోమయాజులు, నూతన ప్రసాద్, రంగనాథ్ వగైరాలనుంచి కూడా మంచినటనసే తీసుకున్నారు దర్శకుడు.

ఈమధ్య వచ్చే తెలుగుసినిమాలలో యింత చక్కటివాడు బూతు-పాటలు, మాటలు దృశ్యాలు, దృశ్యాంతో పిండి వేయటం ఇంగా చూడటానికి సిగ్గుపడాల్సివస్తున్నాయి; 'విజేత' అలాంటి చిత్రం కాదు.

-దోరేంద్ర

"ఎయిడ్స్" వ్యాధి ఉన్న కారణంగా ఎక్కడ చేసుకోకూడదని పాశ్చాత్య దేశాలలో నిర్ణయించారు;

కాని, ఈవ్యాధి తమకు ఉన్నదీ ఏ రోజునగాని, ఏ వయసుగాని ఎలా చెప్తారు?

అందువల్లే ఆ హీరోయిన్ జాగ్రత్త పడి వివాహమాడింది.

(11వ పేజీ కొరవ)

సంక్రమిస్తుంది, ఇటీవలం రాక్ హడ్సన్ అనే హాలివుడ్ నటుడు ఈ వ్యాధితోనే అస్తమించాడు.

ఈ వ్యాధి సోలగేళ్ళ క్రితం గుర్తించబడింది. ఈ నాలుగేళ్ళలో ఈ వ్యాధి ఒక్క అమెరికాలోనే పన్నెండువేల మందికి సోకిందట, వారిలో సగంమంది అనుస్తులు దాకారు,

పోలీసులు

(మొదటి పేజీ కొరవ)

పిస్తాంచి, అసలు విస్మరించినట్లే నటిస్తూ, దర్యాప్తు ప్రక్క్రియను మళ్ళించడంలోనే పోలీసులు నిర్లక్ష్యంలో అనుకూల వత్తిడి వరిస్తున్నది.

ఇదేకాక, నల్గొండజిల్లాకు చెందిన మోత్కూరు పోలీసుస్టేషన్‌లో అంధ్రప్రభ ఉపసంపాదకుడు కరుణాకరరెడ్డిని అక్రమంగా నిర్బంధించి, హింసించిన సంఘటన విలేఖరులను దిగ్భ్రాంతులను చేసింది పత్రికలంట్ల పోలీసుల్లో పెరిగిపోతున్న అసహనభావానికి, దౌర్జన్యరోరణులకు ఇదొక తాజా నిదర్శనంగా భావిస్తున్నారు.

ఆమధ్య హైదరాబాదులో అంధ్రభూమి విలేఖరులను పోలీసులు చావగొట్టి మరీ వేధించారు; ఐరకమ్మ తిరుపత్తూరులో కొట్టారు; నిజామాబాద్‌లో కేరళ పత్రికా విలేఖరిపై జరిగినటువంటి సంఘటనలు ఎన్నో! నెల్లూరు కూడా ఉదయం దినపత్రికా విలేఖరి పోలీసుల నుంచి అవమానం ఎదుర్కొన్నారు.

ఈ సంఘటనల వెనక కూడా పోలీసు ఉన్నతాధికారులుకాని, మంత్రులుకాని జోక్యం చేసుకోలేదు. క్షమాపణ చెప్పడం, చర్యలు తీసుకోవడంవంటివాటి సంగతటుంచండి! కనీసం పోలీసులను మందలించడానికికూడా ఎవరూ ముందుకు రాలేదు. పైపెచ్చు వాటికి మరింత విస్తృత అధికారాలు కట్టబెట్టడానికి యత్నిస్తున్నారు.

— —



"రామరాజ్యం వచ్చిందిలో" ప్రభ, చంద్ర మోహన్

తారలకెక్కడిదీ నల్లడబ్బు?

ప్రముఖ కన్నడహీరో రాజ్ కుమార్ గృహంపై ఆదాయపన్ను శాఖవారు అక్టోబరు 18న అకస్మాత్తుగా దాడిచేశారు. ఈయనకు మద్రాసు లో ఒక భవనం, బెంగుళూరులో ఒక భవనం వున్నాయి. బెంగుళూరు దగ్గర మస్కేర మైన ఒక ఎస్టేట్ కూడా వుంది. వీటన్నిటి మీద ఒకేసారి దాడి జరిగింది. రెండు రోజులపాటు గాలింపు జరిగింది. ఎన్నో దస్తావేజులు పట్టుబడ్డాయి. లెక్కలోలేని దాదాపు పాతికలక్షల రూపాయల్ని, నగలను, వివిధ వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారని వదంతి. ఈసందర్భంలో రాజ్ కుమార్ అభిమాన సంఘాలవారు ఆందోళన చేస్తారేమోనని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ఐ లో చేరవలసిందిగా ఒకప్పుడు రాజ్ కుమార్ కు పిలుపు వచ్చింది కాని, తనకు రాజకీయరంగంలో ప్రవేశించే ఉద్దేశ్యం లేదని రాజ్ కుమార్ తెలియజేశారు. అందుకే, ఆయన అభిమానులపై జరుగుతున్న కాంగ్రెస్ వారిచే

మా మద్రాసు ప్రతినిధి

దండయాత్ర సాగించినట్లు ఒక కథ్రీరు జనతాపార్టీ పత్రికలు లేనిపోనివి ప్రచారం చేయడానికి ప్రయత్నించాయి.

కాని, ఇప్పటివ్వరే కన్నడ రాష్ట్రంలోని సినీతారల అభిమానులు కొట్టుకొట్టుగా విరుచుకుపడుతున్నారు. తారల వద్ద మూలుగుతున్న ధనం తమదే, తాము కష్టపడి ఆర్జించింది. సినిమాటిక్కెట్లు కొని, సినిమాలుచూసే డబ్బులో ఎక్కువ భాగం చేరేది తారలవద్దకే. వాళ్ళ కార్లు, బంగళాలు, విలాసాలు-అన్నిటికీ మూలం తారలు తాము చెమటోడ్చి సంపాదించిన డబ్బే. ఆ డబ్బుకొనే ప్రదర్శిస్తున్నారు. ఆ నల్లధనాన్ని వెలికితీయడానికి కేంద్ర ప్రభుత్వం తక్కువ దశ్యే తీసుకున్నదని కర్నాటకలోని తారల అభిమానసంఘాల వారు గుర్తించే స్థితికివచ్చారు.

కాని, మద్రాసులో తారల అభిమానం పెరిగిపోతూ వున్నది. కొత్తగా ఒక సెక్సీతార పరిచయం గావించబడిం దంటే చాలు అనేక కేంద్రాలలో ఆమెకు ఎన్నో అభిమాన సంఘాలు పుట్టగొడుగుల్లా వెలిసిపోతున్నాయి. థియేటర్లముందు ఆతార బ్యానర్లకు పూలమాలలు వేస్తున్నారు. కొందరు పూజలు చేస్తున్నారు. థియేటర్లో తెరమీద ఆమె కనిపించగానే కాసులు విసిరేస్తున్నారు, పళ్ళు కొడుతున్నారు. ఇలా కటౌట్లమీద పాలుపోసి అభిషేకాలు చేస్తున్నారు. అర్ధనగ్న నటీమణుల అభిమానసంఘాల వల్ల పెరుగుతున్న ధోరణిని గుర్తించే స్థితిలో లేరు.

సినిమా నాయికలే; ఇటీవలనే ప్రముఖ నటి ఒకామె ఇంటిమీద కూడా ఆదాయపు పన్ను శాఖ దాడి చేసింది. మద్రాసులోని ఆమె ఇంట్లో ఒక రంగు పనిముట్లు, బంగారు నగలు, వాకిటి తాకట్లలో దాచిన ధనం ... సొమ్ము పట్టుబడింది.

తెరమీద చుంబనం

కొన్ని హిందీ చిత్రాలో తారలు ప్రియులను అత్యంతసన్నిహితంగా చుంబించడం ఇటీవలి కాలంలో తెలుగు నిర్మాతలుకూడా అలాంటి దృశ్యాలు చిత్రీకరించడానికి సిద్ధమయ్యారు.

ఇటీవల ఒక హీరోయిన్ అందుకు నిరాకరించింది.

"చెల్లెమ్మా, ఇప్పుడు ప్రేక్షకులు దాన్ని హిందీ సినిమాలో అనుమతించారు." అని చెప్పినా, నిర్మాత ఎంతగా నచ్చచెప్పినా ఆ హీరోయిన్ ఒప్పుకోలేదు.

ఇందుకు కారణం "ఎయిడ్స్" భయం కలిగే వ్యాధి గురించి ఆమెకు తెలియడమే. ముద్దులు, శృంగారయుతమైన శారీరక సంపర్కాల వుండే సినిమాలతో నటించడంవలనకూడా ఆ రోగం

—రెవ 10 వ పేజీలో

భర్తవల్లే సుజాతభాస్సలుకోల్పోతుందా?

మద్రాసు మైలాపూర్ లో 'కళాకేంద్ర' చిత్ర నిర్మాణసంస్థవుంది. ఈ భవనంలో డైరెక్టర్ కె. బాలచందర్, నిర్మాతలు వెంకట్రామన్, రాజై, గోవిందరాజ్ వ్యవహారం కార్యాలయం వుంది. ఈ భవంతి పని సుజాత భర్త జయకర్ ది. ఆ భవంతిని ఖాళీ చెయ్యమని జయకర్ కోరారు. ఆ విషయంలో చిన్న ఘర్షణ ఏర్పడింది. అక్టోబరు 13 అర్ధరాత్రి ఈ భవంతికి జయకర్ మనుష్యులు వెళ్ళి, వున్న పరికరాలు, తదితర సామాగ్రిని బయట పడవెయ్యసాగారు. 'కళాకేంద్ర' కార్యాలయంలో అప్పు డున్న కొందరు ప్రతిఘటించారు మాటా మాటా పెరిగింది. జయకర్ అనుచరులు దౌర్జన్యం చేయడానికి వచ్చారని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంలో జయకర్ ను, కారు డ్రైవర్ కోదండం, నాంచి చంద్రశేఖర్ పోలీసులు ఐపిసి 143, 148, 448 సెక్షన్ల కింద అరెస్ట్ చేశారు. అనంతరం బెయిల్ మీద విడుదల చేశారు.

జయకర్ వ్యాపారంగా పారిశ్రామికుడు, విద్యాధికుడు పారిశ్రామిక వేత్త. 'ఇండో కాంటినెంటల్' అధినేతగా అప్పుడప్పుడు వెళ్తూ విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈయన సుజాత ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. వీళ్ళకో

జయకర్ అరెస్టు

అబ్బాయి కూడా. ఇదివరకు ఎంతో అన్యోన్యంగావున్న సుజాత, జయకర్ ల మధ్య ఇటీవల ఏవో భేదాభిప్రాయాలొచ్చాయని కొందరు అంటున్నారు. సుజాత ఏ చిత్రంలోనైనా నటించడానికి అంగీకరించే ముందు కథ జయకర్ కు వినిపించి తీరాలంటారు. ఆయనకు కథ నచ్చకపోతే ఆమె మానుకోవలసిందే. కొన్ని పెద్ద సంస్థల నిర్మించే చక్కని చిత్రాలను సుజాత భర్త జోక్యం కారణంగా తిరస్కరించవలసివచ్చింది. ఆ తర్వాత అలాంటి పాత్రలను ఇతర నటీమణులు ధరించి పేరు పొందటంతో సుజాతకు బాధ కలిగించిందని వినిపించింది. అయినా, ఈ విషయం ఇంతవరకు బయటపడకుండా విన్నారు వుండేది. ఇటీవలే బయటకు పొక్కింది. సుజాత వ్యక్తిగతంగా చిత్ర నిర్మాణానికి పన్నాహాలుకూడా చేస్తోంది. మధ్యలో మరో గొడవ వచ్చిపడింది. సుజాతకు ఇప్పుడు తెలుగుచిత్రాలులేవు, ఎక్కువగా తమిళ చిత్రాలలోనే నటిస్తోంది. జయకర్ కు భయపడి కొందరు తమిళ నిర్మాతలామెకు బుక్ చేయడానికి వెనుకంజవేసే సందర్భాలు కూడా ఉన్నాయి.

'ఆంధ్ర పాపారాయుడు'లో ఎస్. రాజేశ్వరరావు

కృష్ణంరాజు కథానాయకుడు లేకుండా కేవలం మసాలాకే ప్రాముఖ్యతనిచ్చే చిత్రాలలో నటించకూడదనే నిర్ణయాని కొచ్చారు. అన్ని చిత్రాలూ మంచివిచేయాలనే ఆయన తపన. కాని, చక్కని కథ, పాత్రంలో ఎక్కడైనా ఎన్నుకొని కథలు తీసుక రాగలంకా? అందుకే స్వయంగా "ఆంధ్ర పాపారాయుడు" చిత్రాన్ని నిర్మించడానికి సిద్ధమయ్యారు. అందులో ఈయనతో పాటు మోహన్ బాబు, జగ్గయ్య, జయప్రద, జయసుధ, విజయశాంతి లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. దాసరి నారాయణరావు రచన, దర్శకత్వం. చాలాకాలం తర్వాత ఎస్. రాజేశ్వరరావు సంగీతం అందిస్తున్న చిత్రమిది.

డైరెక్టర్ భాగ్యరాజా, ప్రవీణ తల్లి గొడవ

ప్రవీణ తెలుగమ్మాయి. అసలుపేరు పార్వతి. కొన్ని చిత్రాల్లో నటించింది. బాగా డబ్బు సంపాదించింది. ఈమెను సుప్రసిద్ధ తమిళ నిర్మాత, రచయిత, హీరో భాగ్యరాజా ప్రేమించారు, పెళ్ళి చేసుకున్నారు. ఆ తర్వాత ఆమె పచ్చ కామెర్ల వ్యాధితో మరణించింది. దాంతో ఆమె తల్లి చెల్లెలు దిక్కులేనివాళ్ళయ్యారు. భాగ్యరాజా మరో పెళ్ళి చేసుకున్నారు. దివంగత నటి ప్రవీణ తల్లి కోర్టుకెక్కి భాగ్యరాజా మీద, తన కూతురు ఎంతో డబ్బు సంపాదించిందని, అదంతా ఆమె స్వార్జితమే కనుక ఆ డబ్బులోని భాగ్యరాజాకి ఏ మాత్రం హక్కులేదని, అంతా తనకే చెందాలని దావా వేసింది. విచారణ జరుగుతుంది.

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)